ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
బుధవారం | 5 | జూన్ | 2024    పేజీలు: 4

మిర్యాలగూడలో కాంగ్రెస్
## భారీ విజయోత్సవ ర్యాలీ
మిర్యాలగూడ అభివృద్ధికి కృషి చేస్తా.. : ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి



4



# నల్లగొండ ఖ్యాతిని దేశానికి చాటారు

### మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

హాలియా,జూన్4(ప్రజా జ్యోతి) : నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఘన విజయం సాధించారు.తొలి రౌండ్ నుంచి ఆదిక్యతను ప్రదర్శిస్తూ వస్తున్నారు. రఘువీర్ రెడ్డి పోలింగ్ కౌంటింగ్ పూర్తి అయ్యేసరికి 5,52,906 భారీ ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తన సమీప బీజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పై విజయం సాధించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా జానారెడ్డి మంగళవారం కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతూ రఘువీర్ రెడ్డి గెలుపు కోసం పనిచేసిన ఓటర్ మహాశయులకు ధన్యవాదాలు తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తూచా తప్పకుండా నెరవేరుస్తాడని చెప్పారు. అనంతరం ఎంపీగా ఎన్నికైన రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే భారీ మెజారిటీ ఇచ్చిన నల్లగొండ జిల్లా ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. భారీ మెజారిటీ కోసం కృషి చేసిన నాయకులు కార్యకర్తలు నా విజయం కోసం పనిచేశారని బీఆర్ఎస్ పార్టీపై వ్యతిరేకతతో ప్రజలు అసెంబ్లీ ఎన్నికలలో పట్టం కట్టారని చెప్పారు.ఆరు నెలల కాంగ్రెస్ పాలనను నమ్మి నన్ను ఆశీర్వదించారని నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నల్లగొండ పార్లమెంట్ అభివృద్ధి కోసం పనిచేస్తానని రఘువీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజలు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరితో కలిసి పని చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి
# ఘనవిజయం

### మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ,జూన్ 4, (ప్రజాజ్యోతి): నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో,ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి బీజేపీ పార్టీ,ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి,5,59,906,ఓట్ల భారీ మెజారిటీ తో ఎంపీ సీటు ను కైవసం చేసుకోవడం జరిగింది. అనంతరం నల్లగొండ పట్టణం లో కార్యకర్తల నడుమ మంత్రి కోమటిరెడ్డి ఈ సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు ,మునుగోడు ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి, సాగర్,ఎమ్మెల్యే జై వీర్, నకరకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కుందూరు జానారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ అయిన కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇన్ని రోజులు విశ్రాంతి లేకుండా నా గెలుపు కోసం ప్రతినిత్యం శ్రమించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,మహిళా నాయకులకు యువజన కాంగ్రెస్ మరియు ఎన్ఎస్‌యుఐ నాయకు లకు ముఖ్యంగా ముస్లిం మైనారిటీ మరియు ఇతర వర్గాల నాయకులకు కార్యకర్తలకు పేరు పేరున శిర స్సు వంచి ధన్యవాదములు తెలిపారు.అదే విధంగా నన్ను ఓడగొట్టడానికి బిఆర్ఎస్, బీజేపీ,కలిసి విశ్వ ప్రయత్నాలు చేశాయని,కెసిఆర్ తన ఆత్మ గౌరవాన్ని బీజేపీ కి తాకట్టు పెట్టిన ప్రజలు మాత్రం తనకే పట్టం కట్టారని అన్నారు.

మంత్రి మాట్లాడుతూ రఘు వీర్‌కు ఇంత భారీ



మెజార్టీ రావడం కాంగ్రెస్ కార్యకర్తల కష్టం వెలకట్టలేనిది ఇచ్చిన ప్రతి హామీలన్నీ అమలు చేస్తామని, భువనగిరిలో రెండు లక్షల పైచిలుకు మెజార్టీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందాడు. అభివృద్ధి యే లక్ష్యంగా మంత్రి ఉత్తం నేను జిల్లాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాట ఇచ్చానని ఎట్టి పరిస్థితిలో ..మిగతా 2లో

## భువనగిరి కోటపై
# కాంగ్రెస్ జెండా

**మాట నిలబెట్టుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**
**2,21,378 ఓట్ల మెజార్టీని సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి**
**రెండో స్థానంలో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్**
**మూడో స్థానానికి దిగ జారిన బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్**
**బిఆర్ఎస్ భవిష్యత్తు అగమ్య గోచారం**



సంస్థాన్ నారాయణపురం, జూన్ 04, (ప్రజాజ్యోతి) : పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 2,21,378 ఓట్ల మెజారిటీతో గెలుపొంది రికార్డు సృష్టించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ ఇంచార్జిగా రాజగోపాల్ రెడ్డి అంతా తానై ముందుకు నడిపించారు. తన రాజకీయ చాతుర్యంతో చామల కిరణ్ కుమార్ రెడ్డిని భువనగిరిలో ఎంపీగా మెజార్టీతో గెలిపించారనేది అందరికీ తెలిసిన విషయమే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 6,22,635 ఓట్లు సాధించగా, బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ 4,01,257 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ 2,54,306 కోర్టు సాధించి మూడో స్థానానికి పరిమితమయ్యారు. సిపిఎం అభ్యర్థి జహంగీర్ 28,379 ..మిగతా 2లో

## నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి
# ఘనవిజయం

మొదటి పేజీ తరువాయి...



రఘువీర్‌ను ఎంపీగా గెలిపించి నల్లగొండకు విజయ అందించి శంకరం పూరిస్తామని నా మాటను, నమ్మి తన నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు కష్టపడి ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపాలిటీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ అభగని రమేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్, ఎండి ఖయ్యూం బాబా, బీరపువ్వ సైదులు, నకరె కంటి అశోక్ , మాతంగి సైదులు ,బోగరి రామకృష్ణ, ఎనమల్ల శేఖర్, బోగరి భరత్ , బోగరి వెంకటేశం రంజిత్ నామ వెంకటేశం, మహిళా నాయకురాలు పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, జక్కలి లలిత, దుబ్బ రూప, బొబ్బలి స్వరూప, బోగరి ప్రమీల బోగరి కల్పన నాయకులు మాజీ సర్పంచులు వార్డ్ నెంబర్లు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా

మొదటి పేజీ తరువాయి...

ఓట్లను సాధించగలిగారు. భువనగిరి పార్లమెంటు స్థానం ఏర్పడిన నాటి నుంచి ఇంత భారీ మెజార్టీతో ఎవరు గెలవలేదు. రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీల మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్నది. ఇటీవలనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను ఓడించేందుకు బిఆర్ఎస్, బిజెపి పార్టీలు సర్వశక్తులను వడ్డీ పోరాడాయి. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అంతర్గతంగా తమ ఓట్లను బిజెపి పార్టీకి వేయించి వెన్నుదన్నుగా నిలిచిందనే చర్చ సర్వత్ర వినిపిస్తున్నది. టిఆర్ఎస్ పార్టీ ఎన్ని ఎత్తుగడలు వేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని ఓడించలేకపోయారనేది చర్చ సాగుతున్నది. బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మోడీ గాలిలో గెలుస్తామనే దీమా లో ఉన్న కూడా భువనగిరి పార్లమెంటు లో సాధ్యపడలేదు. దీనితో బోర నరసయ్య గౌడ్ రెండవ స్థానానికే పరిమితమయ్యారు.

### మొదటిసారి పోటీతోనే ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి

భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన మొదటి సారి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందారు. ఇంతకుముందు ప్రస్తుతం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం మొదటిసారి భువనగిరి నుంచి పార్లమెంటు అభ్యర్థిగా 2009 లో పోటీ చేసి అప్పటి మిత్రపక్షాల అభ్యర్థి, సిపిఐ ఎం నాయకుడు నోముల నరసింహయ్య పై 1.40 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2014లో బూర నర్సయ్య గౌడ్ సైతం టిఆర్ఎస్ పార్టీ నుంచి మొదటిసారిగా ఎంపీగా పోటీ చేసి 30 వేల మెజార్టీతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై గెలుపొందారు.



### భువనగిరి గడ్డ కాంగ్రెస్‌కు అడ్డా...

భువనగిరి పార్లమెంటు స్థానం 2008 ఏర్పడిన తర్వాత నాలుగు సార్లు జరిగిన ఎన్నికల్లో మూడుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందారు. 2009లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపొందారు. 2014 లో జరిగిన ఎన్నికల్లో మాత్రమే టిఆర్ఎస్ పార్టీ నుంచి బూర నర్సయ్య గౌడ్ గెలుపొందారు. 2019లో జరిగిన ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలుపొందారు. 2024లో జరిగిన ప్రస్తుత ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించారు.

### అసెంబ్లీ ఎన్నికల్లో పెరిగి... పార్లమెంటులో తగ్గిన కాంగ్రెస్ ఓటింగ్

ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీకి 8 లక్షల 7 వేల ఓట్లు లభించాయి. కానీ ప్రస్తుత పార్లమెంటే ఎన్నికల్లో 6 లక్షల 22 వేల ఓట్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి లభించాయి. బిఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో 5 లక్షల 60 వేల ఓట్లు సాధించి ద్వితీయ స్థానంలో నిలవగా, ప్రస్తుత ఎన్నికల్లో 2. లక్షల 54 వేల ఓట్లను మాత్రమే సాధించి మూడవ స్థానానికే పరిమితమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 74 వేల ఓట్లను మాత్రమే సాధించిన బిజెపి పార్టీ అనూహ్యంగా పుంజుకొని పార్లమెంట్ ఎన్నికల్లో 4 లక్షల ఒక వెయ్యి ఓట్లను సాధించి రెండవ స్థానంలో నిలిచింది. ఈ ఎన్నికల్లో బిజెపి ఏకంగా 3 లక్షల 27 వేల ఓట్లను అదనంగా సాధించి రికార్డు సృష్టించిందని చెప్పవచ్చు. దేశవ్యాప్తంగా బిజెపి చేసిన ప్రచారం, మోడీ మాయాజాలం తో పాటు టిఆర్ఎస్ పార్టీ అంతర్గత మద్దతు, బూర నర్సయ్య గౌడ్ కుల సామాజిక నేపద్యము కూడా కలిసి వచ్చిందనే చెప్పవచ్చు.

### అగమ్యగోచరంగా బిఆర్ఎస్ భవిష్యత్

రాష్ట్రంలో అధికారం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు అగమ్య గోచరంగా మారిపోయింది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక సీటు కూడా రాకపోవడంతో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కనీసం రెండవ స్థానంలో నిలవడానికి కూడా ఆ పార్టీ పోటీని ఇవ్వకపోవడం తో ప్రజలలో విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నది. ఆరు నెలల్లోనే అధికారం కోల్పోవడం, పార్లమెంట్ ఎన్నికల్లో మరింత దిగజారిపోవడం పార్టీ భవిష్యత్తుని అంధకారంలోకి నెట్టివేసిందని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం టిఆర్ఎస్ పార్టీ భవిష్యత్తునే పణంగా పెట్టి తమ ఓటు బ్యాంకును ను సైతం బిజెపికి మళ్ళించడం ఆ పార్టీ భవిష్యత్తుని నిర్వీర్యం చేసుకుంటున్నట్లేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరో 5 ఏళ్ల వరకు టిఆర్ఎస్ పార్టీ నిలదొక్కుకొని ప్రజల మన్ననలు పొందితేనే ఆ పార్టీకి భవిష్యత్తు ఉంటుందని లేదంటే ఏదో ఒక జాతీయ పార్టీలో విలీనం కాక తప్పదని చర్చ సాగుతున్నది.

# చామల గెలుపుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

### రాజన్నకి మాటిచ్చాం..కిరణ్ అన్నను గెలిపించాం

నాంపల్లి, జూన్,04(ప్రజా జ్యోతి): భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 2,21,378 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, అంగడి బజార్ సెంటర్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు



పానగంటి వెంకటయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిజె సప్పులతో, ఆటపాటలతో, బాణాసంచా పేల్చి, జై కాంగ్రెస్, జై రాజగోపాల్ రెడ్డి, జై కిరణ్ కుమార్ రెడ్డి పలు నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ తరుపు నుండి ఎంపీగా గెలుపొందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపులో మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాత్ర కీలకమన్నారు. రాజన్నకు ఒక మాటిచ్చాం కిరణ్ అన్నాను గెలిపించాం అన్నారు. భువనగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డగా నిరూపించారని అన్నారు. బీఆర్ఎస్,బీజేపి పార్టీలు ఎన్ని ఎత్తుగడలేసిన కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరని, కాంగ్రెస్ పార్టీ అఖండ భారీ మెజారిటీ విజయం సాధించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతో భువనగిరి అభివృద్ధి ఇక ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాంపల్లి హనుమంతు, దోటీ పరమేష్, గాదేపాక రాజు,కామనబోయిన యాదయ్య, గాదేపాక రమేష్, కామిశెట్టి చత్రపతి పన్నాల మల్లయ్య, వీరమల్ల నాగరాజు, ఎదుల్ల రాములు, పూల నాగరాజు, ఎదుల్ల లోహిత్ రెడ్డి, పార్టీ శ్రేణులు, జి. నవీన్, సురేందర్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపుతో సంబరాలు



నిడమనూరు,జూన్ 04(ప్రజాజ్యోతి): నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు సందర్భంగా టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు నిడమానూరు మండల పరిధిలోని రాజన్నగూడెం, తుమ్మడం, నారమ్మగూడెం, నిడమానూరు, పార్వతీపురం, ఊట్కూరు, నందికొండ వారిగూడెం, ముప్పారం, ఎర్రబెల్లి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో మంగళవారం %దీ=ా ,దీజీూ% అభ్యర్థులపై అఖండమైన మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపొందారు. ఆ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులో ఉత్కంఠాన్ని రేపుతూ మరింత బలోపేతాన్ని బాధ్యతను పెంచినట్టు కార్యకర్తలు భావిస్తున్నారు. నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సొంత ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి చెంప చెల్లుమన్నట్లు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు,జడ్పీటీసీలు తీర్పు ఇచ్చారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరికొన్ని రోజుల్లో స్థానిక ఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీకి చెంప చెల్లుమనే విధంగా తీర్పు ఇవ్వనున్నట్లు ప్రజలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు జెడ్పిటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ యడవల్లి రంగశాయిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్, వివేక్ రెడ్డిఎడవెల్లి వల్లభరెడ్డి,మాజీ ఎంపీపీ యదుళ్ల పద్మ,వెంకట్ రెడ్డి పీసీసీ డెలికేట్ మెంబర్, రాజన్నగూడెం ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి, రాజన్నగూడెం తాజా మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య, మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, ఉన్నం చిన్నవీరయ్య, నారమ్మగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుబ్బాకుల రాంరెడ్డి,మాజీ ఎంపీటిసి మెరుగు మధు,సోమవారిగూడెం కాంగ్రెస్ నాయకులు చెరక శ్రీను, నారమ్మగూడెం తాజా మాజీ సర్పంచ్ కొండా శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి వల్లభ్ రెడ్డి,దుబ్బాకుల రాంరెడ్డి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ లు మజ్జిగపు దయాకర్ రెడ్డి,బత్తుల అశోక్,దేవిరెడ్డి నాగిరెడ్డి,ఎదుళ్ల సోమిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మండలి నాగేందర్ ,ఆనంద్, జీవన్ రెడ్డి, శ్రీరాములు,గోవర్ధన్, సుంకరబోయిన వెంకన్న, మోసాల శ్రీను,ప్రభాకర్,సంబంధిత అధికారులు,పార్టీ శ్రేణులు, వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్లు,గ్రామ శాఖలు కాంగ్రెస్, పార్టీ యువ నాయకులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ గెలుపు సంబరాల్లో మహిళ నాయకులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే

భువనగిరి,జూన్ 4 (ప్రజాజ్యోతి): భువనగిరి పార్ల మెంట్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.ఈ విజయోత్సవ సంబరాల్లో మహిళ నాయకులతో కలిసి పాల్గొన్న భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నిద్ర హారాలు మాని ఎంతో శ్రమించి,కష్టపడి,ఎవ్వరికి భయ పడకుండా,





నిస్వార్థంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాల గురించి వివరిస్తూ ఎంపీ అభ్యర్థి చామల ను గెలిపించిన మహిళా నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలవడానికి మహిళలు,ఎంతో కృషి చేసారని అన్నారు.గడప గడప కు వెళ్తూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రం లో ప్రవేశ పెట్టిన ఉచిత పథకాలను మహిళలకు ప్రజలకు వివరిస్తూ నీతి నిజాయితీ గా కష్టపడి ఎంపీ అభ్యర్థి గెలవడానికి కారకులైన మహిళా నాయకులకు పేరు పేరున ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు.అదే విధంగా ఎంపీ గెలిచిన సందర్భంగా కాచారం ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ గెలుపు సంబరాల్లో లో విశిష్ట అతిథి, కుంభం కీర్తి రెడ్డి మహిళా కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ పావని బ్లాక్ అధ్యక్షురాలు స్వరూప కౌన్సిలర్ శమంత.మండల అధ్యక్షురాలు రజిత,మోట కొండూరు మండల అధ్య క్షురాలు,ఝాన్సీ భువనగిరి పట్టణ అధ్యక్షు రాలు కాళ్ళ స్వాతి,శ్రీలత భాగ్యమ్మ,సుమలత,లలిత తదితరులు పాల్గొన్నారు.



## రఘువీర్ రెడ్డికి అభినందనలు తెలిపిన ఎంఎల్ఏ పద్మావతి

కోదాడ టౌన్ జూన్ 4 (ప్రజా జ్యోతి): లోక సభ ఎన్నికల ఫలితాల్లో నల్లగొండ ఎం పీ స్థానం నుండి భారీ మెజారిటీతో గెలుపొందిన కుందూరు రఘువీర్ రెడ్డి నీ కోదాడ ఎం ఎల్ ఏ పద్మావతి అభినందించారు. మంగళవారం నల్లగొండలోని కౌంటింగ్ కేంద్రం వద్ద రఘువీర్ ను కలిసిన ఆమె ఎం పీ గా ఎన్నిక అయినందుకు శుభాకాంక్షలు తెలిపారు. నల్లగొండ లోక్ సభ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి తో ఈ విజయం సాధ్యమైందన్నారు. రఘువీర్ నాయకత్వంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేతల సంబరాలు

సంస్థాన్ నారాయణపురం, జూన్ 04, (ప్రజాజ్యోతి) : భువనగిరి పార్లమెంటు స్థానంలో ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు పట్ల ఆ పార్టీ నాయకులు మంగళవారం సాయంత్రం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున పటాకులు కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో రాజగోపాల్ రెడ్డి విస్తృతంగా పర్యటించి ప్రచారం చేశారన్నారు. గెలుపు భారం అంతా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పైనే నిలిచిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించినందుకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, నాయకులు ఉప్పల లింగస్వామి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, జక్కిడి చంద్రారెడ్డి, రతిపల్లి యాదయ్య, చిలుకూరు శ్రీనివాస్, చిలువేరు కృష్ణ, మోసా ఖాన్ ,అడ్డు, దూసరి వెంకటేష్, మేడం సాయి కిషోర్ కుమార్, గునిగంటి రాజు, దానయ్య, శ్రీనివాస్, వీరస్వామి, నరసింహ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రలో టిడిపి గెలుపుతో సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు

మిర్యాలగూడ, జూన్ 04,( ప్రజా జ్యోతి ): ఆంధ్రప్రదేశ్లో భారీ మెజార్టీతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పోగుల సైదులు గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు.పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి,స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర అభివృద్ధి లేక పడుతున్న ఇబ్బందులు తొలగిపోయేలా ఒక విజన్ గల నాయకుడు చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావడం ఆంధ్ర ప్రజల అదృష్టం అన్నారు.రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందని అన్నారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ జానీ బాషా,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు, పట్టణ కన్వీనర్ శ్రీనివాస్, చిలుకల వెంకన్న,గాత్ర ప్రభాకర్, నాగేందర్,గుంజ రామకృష్ణ, వేముల రాజు, గుంజ బాబు, గుంజ నాగరాజు, తమ్మిషెట్టి నవీన్,వేముల వెంకన్న,శంకర్, దుర్గారావు, వెంకటేశ్వర్లు, దయాకర్, శ్రీను, శివ, సాయి, శ్రీనివాస్, గణేష్,భాష తదితరులు పాల్గొన్నారు.





## టిడిపి నేతల సంబరాలు

సంస్థాన్ నారాయణపురం, జూన్ 04, (ప్రజాజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో అధికారంలోకి వస్తుండడం తో మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంచారు. చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అవుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మళ్లీ తెలుగుదేశం పార్టీకి మంచి రోజులు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అవ్వారి సుబ్బారావు, రాష్ట్ర తెలుగు రైతు నాయకుడు శ్రీపతి రామ్ రెడ్డి, బీసీ సెల్ నాయకుడు కాటేపల్లి వెంకటేశం, నాయకులు బొడ్డుపల్లి అంజయ్య, బొల్లేపల్లి భగవంతు, నీళ్ల జంగయ్య, గోలి వెంకటేష్, దేవరపల్లి జనార్దన్ రెడ్డి, అప్పిడి మల్లారెడ్డి, అనుముల చెన్నయ్య, నర్రి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి 164 స్థానాలు గెలుపుతో సంబరాలు

నిడమనూరు , జూన్ 04(ప్రజాజ్యోతి):ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ఫుల్ పిక్చర్ వచ్చేసింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిలోని టీడీపీ 144 సీట్లలో పోటీ చేయగా135స్థానాలు,జనసేన 21స్థానాలు, బిజేపి 10స్థానాలకు గాను 08స్థానాలు గెలుపొందారు .కూటమి 164 స్థానాలు గెలుపోందడంతో నల్లగొండ జిల్లా నిడమానూరు మండలంలో టిడిపి శ్రేణులు, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కట్టా నర్సింహారావు, మేక సత్తిబాబు,మల్లినేని రాజేంద్ర,గల్లా చంద్రశేఖర్,కన్నెగంటి అనిల్,రాజేశ్, శ్రీను, అప్పయ్య, నేమాని ప్రసాద్, సంజయ్ చౌదరి,తిరుపతి రావు, శ్రీను,జమాల్, గూడపూరీ చిన్ని,ముద్దా వెంకన్న,తిరుపతి, టిడిపి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన పార్లమెంట్ కోకన్వీనర్ పిల్లిరామరాజు యాదవ్

నల్లగొండ, జూన్ 4, (ప్రజా జ్యోతి): నల్లగొండ నియోజకవర్గ పరిధి నుండి బీజేపీ కి 51,451 యాభై ఒక వేయి నాలుగు వందల యాభై ఒకటి వేల ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదములు , బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు,నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ.. నల్లగొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి కోసం ప్రతి గడప గడపకు తిరిగి నల్లగొండ నియోజకవర్గం పరిధిలో 51,451 వేల ఓట్లు ఓట్లు వేయించిన నాయకులకు, కార్యకర్తకు ధన్యవాదములు. అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగైతే నాపై ప్రేమ చూపించారో అదే ప్రేమను చూయిస్తూ నల్గొండ నియోజకవర్గంలో పిల్లి రామరాజు గా నాకు అండగా నిలిచి ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను ... ప్రతి కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటా.నా ఉపిరి ఉన్నంత కాలం నల్లగొండ నియోజకర్గ సమస్యల పై కొట్లాడుతా లికాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీలు ప్రతి యొక్క అర్హులకు అందే విధంగా నిరంతరం పోరాటం చేసి కృషి చేస్తా.



# బంగారం దుకాణాలపై గుట్టుగా తనిఖీలు..!

**ఐటీ దాడులంటూ షాపులు మూసి పలాయనం చిత్తగించిన యజమానులు!!**

**ఇటీవల ఆంధ్రాలో బంగారం రవాణా చేస్తూ పలుచోట్ల పట్టుబడిన మిర్యాలగూడ వాసులు**



మిర్యాలగూడ, జూన్ 04,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని బంగారం దుకాణాలు ఒక్కసారిగా మూతపడ్డాయి... ఇన్కమ్ టాక్స్ ( ఆదాయ పన్ను ) అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు అన్న ప్రచారంతో గుట్టుగా షాపులు మూసిన దుకాణాల యజమానులు పలాయనం చిత్తగించారు... ఇటీవల జీరోలో( ప్రభుత్వానికి పన్ను చెల్లించకుండా ) బంగారం రవాణా చేస్తూ ఆంధ్రప్రదేశ్లో పలుచోట్ల మిర్యాలగూడ వాసులు పట్టుబడ్డారు...ఈ కేసు దర్యాప్తు మొదలుపెట్టిన అక్కడి పోలీసులు, ఇన్కమ్ టాక్స్ అధికారులు నల్లగొండ జిల్లా ఐటీ అధికారులకు సమాచారం అందించడంతో... వారు పలు షాపుల్లో గోప్యంగా తనిఖీలు మొదలుపెట్టారని సమాచారం.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న



మిర్యాలగూడ పట్టణంలో నల్లగొండ జిల్లాలోనే అత్యధికంగా బంగారం షాపులు ఉన్నాయి. నిత్యం లక్షల రూపాయల వ్యాపార లావాదేవీలు జరుగుతుంటాయి. ఇటీవల బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో కొందరు షాప్ యజమానులు కేరళ, చెన్నై తదితర ప్రాంతాల నుండి ప్రభుత్వానికి పన్ను చెల్లించకుండా బంగారాన్ని గుట్టుచప్పుడు కాకుండా మిర్యాలగూడ కు తరలిస్తూ జీరో దందాకు తెర లేపారని ఆరోపణలువ్యక్తమవుతున్నాయి .అనతి కాలంలోనే లక్షల రూపాయలు జేబుల్లో నిండుతుండటంతో ఈ జీరో దందా అనేకమంది కొనసాగిస్తున్నారని సమాచారం. బంగారం షాపుల్లో వస్తువులు తయారుచేసిన,అమ్మకాలు జరిపినా ఒకరిద్దరు మినహా అనేక దుకాణాల యజమానులు బిల్లులు ఇవ్వకపోవడం గమనార్హం.దీంతో ప్రభుత్వ ఆదాయానికి ప్రతినెల లక్షల్లో గండి కొడుతున్నారని అనేక ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కొద్దిరోజుల క్రితం బంగారాన్ని జీరో లో తీసుకువచ్చేందుకు వెళుతూకొందరు, మరికొందరు బంగారాన్ని రవాణా చేస్తూ సుమారు మూడు కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ లోని కావలి, నెల్లూరు, వెంకటాచలం ప్రాంతాలలో తనిఖీలలో పట్టుబడి నట్లు వార్తలు వచ్చాయి.వారిలో మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన వాసులు ఉండటంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై లోతుగా దర్యాప్తు చేపట్టిన ఐటీ శాఖ అధికారులు మిర్యాలగూడ లో కొనసాగుతున్న జీరో దందాపై తెలంగాణలోని అధికారులకు సమాచారం అందించినట్లు సమాచారం. దానిలో భాగంగా జిల్లా ఐటి, జిఎస్టి అధికారులు మంగళవారం శ్రీదేవి ట్రేడర్స్ పేరిట ఉన్న బంగారం షాపులో గుట్టుగా తనిఖీలు చేపట్టారు.పట్టణంలోని రెండు బంగారం షాపులలో అధికారులు తనిఖీలను నిర్వహిస్తూ ఉండటంతో పసిగట్టిన మిగిలిన షాపుల వారు ఏదో ఉపద్రవం ముంచుకు వచ్చినట్టు ఒక్కసారిగా షాపులను మూసివేసి పలాయనం చిత్తగించారు. దీంతో ఏం జరుగుతుందో తెలియని బంగారం పనిచేసే దినసరి కూలీలు షాపుల చుట్టుపక్కల ప్రాంతాల్లో పడిగాపులు కాశారు. వివరాల కోసం ప్రయత్నించిన పాత్రికేయులకు అధికారులు వివరాలు తెలుపకపోవడం కోసమెరుపు. కాగా ఈ దాడులు ఒక్కరోజు కు పరిమితమవుతాయా..? మిర్యాలగూడలో బంగారం షాపుల జీరో దందాపై పూర్తి కట్టడి చేసేందుకు మళ్లీ దాడులు చేస్తారా అనేది కొద్ది రోజుల్లో తేలాల్సి ఉంది.

## నేనే రాజు నేనే మంత్రి అంటున్న ఓ మహిళా అధికారి

చింతపల్లి జూన్ 04 (ప్రజాజ్యోతి) నల్గొండ జిల్లా చింతపల్లి మండలోని ఓ కార్యాలయంలో ఓ మహిళ అధికారి ఆడిందే ఆట పాడిందే పాటగా ఆమె వ్యవహారం సాగుతోంది. నిత్యం ఆ కార్యాలయంలో ఎవరో ఒక మహిళ వేధింపులకు గురవుతున్నా పట్టించుకె నాధుడే లేరు.ఇలా సంవత్సరాల కొద్దీ అదే కుర్చీలో కూర్చొని పెత్తనం కొనసాగిస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.అంతకి ఆ కార్యాలయం ఏంటిది? ఆమె ఎవరు? ఓ అధికారిపై మహిళాలు పర్యాదు చేసిన ఎందుకు వెనకేసుకొస్తున్నారు? గ్రేడింగ్ పేరుతో కోతలు?జీతాలు అడిగితే బెదిరింపుల? మహిళాలు వేధిస్తున్న అధికారులు ఎవరు? మరో కథనంలో పూర్తి సమాచారంతో మీ ముందుకు.

## మండలంలో భారీ మెజార్టీ అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు



అనంతగిరి జూన్3( ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీరా రెడ్డికి విజయాన్ని అందించిన మండల ఓటర్లకు మండల అధ్యక్షుడు మస్కు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 10,166 ఓట్లతో భారీ మెజార్టీ ఇచ్చిన మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీపై అభిమానం చూపినందుకు ప్రతి ఒక్క ఓటర్ కి కార్యకర్తకు నాయకులు రుణపడి ఉన్నామన్నారు. ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు చేరువయ్యేలా కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో అభివృద్ధికి పార్టీ తరఫున తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

## ఏపిలో టిడిపి విజయంతో తెలంగాణలో విజయోత్సవ ర్యాలీలు



పెన్ పహాడ్ జూన్ 4(ప్రజా జ్యోతి): ఆంధ్రాలో టిడిపి జనసేన బిజెపి కూటమి ఘనవిజయం సాధించి అధికారంలోకి రావడంతో పెన్ పహాడ్ మండలంలో వివిధ గ్రామాలలో బాణా సంచాల కాల్చి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చీదేళ్ల గ్రామంలో విజయోత్సవ భారీ ర్యాలీ నిర్వహించి బాణా సంచాల కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు కొండమీది గోపయ్య (ఎర్ర) కార్యదర్శి గొట్టిపర్తి గోవిందయ్య, సీనియర్ నాయకులు మునగలేటి నాగయ్య, మాజీ సర్పంచ్ కొండమీది వెంకన్న, జూలకంటి రాజశేఖర్ రెడ్డి.సురభి సైదులు, సురభి పాండు, కొండమీది సోమయ్య, బెల్లంకొండ వెంకటేశం, గొల్ల గోపుల కిరణ్, రాయి శెట్టి మురళి,టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



## సంక్షేమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ఆంధ్ర ప్రజలు

**నిరంకుశత్వా పాలనకు చరమగీతం**

మోతె జూన్ 4( ప్రజా జ్యోతి ): గత నెల రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్టంలో జరిగిన అసెంబ్లీ ఎన్నిక ఫలితాలకు తెర తెగింది.దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో నిరంకుశత్వా ,అరాచక,దౌర్జన్య జగన్ పాలనను అంతం చేసి.ప్రజా సంక్షేమం కోసం పాటుపడే టిడిపిని గెలిపించిన ఆంధ్ర ప్రజలకు టిడిపి పార్టీ వాణిజ్య విభాగం కోడె వాసు బాబు కృతజ్ఞతలు తెలియజేషి.మోతె మండల కేంద్రంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.సీనియర్ నాయకుడు రాష్ట్ర కార్యదర్శి బయ్య నారాయణ మాట్లాడుతూ ఆంధ్ర ప్రజల తీర్పు అద్భుతం అని కొనియాడారు.ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి వెంకటనర్సయ్య కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోసపాటి రాములు,మండల కార్యదర్శి నాగిరెడ్డి వెంకట్రెడ్డి,గురిజాల రాములు,జానిపాషా, గ్రామశాఖ అధ్యక్షుడు అండెం సైదులు,గురిజాల వెంకన్న,సైదులు,



## మిర్యాలగూడలో కాంగ్రెస్ భారీ విజయోత్సవ ర్యాలీ

**మిర్యాలగూడ అభివృద్ధికి కృషి చేస్తా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి**



మిర్యాలగూడ, జూన్ 04,( ప్రజా జ్యోతి ): దేశంలోనే అత్యధిక మెజారిటీలో మూడో స్థానంలో, తెలంగాణలో మొట్టమొదటి స్థానంలో 5,60,368 ఓట్ల భారీ మెజార్టీతో నల్లగొండ ఎంపీగా గెలుపొందిన కుందూరు రఘువీర్ రెడ్డి చరిత్ర సృష్టించారు. రఘురెడ్డి భారీ మెజార్టీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. నల్లగొండలోని ఓట్ల లెక్కింపు కేంద్రం నుండి రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి లతో బయలుదేరిన లక్ష్మారెడ్డికి మిర్యాలగూడ రామచంద్ర రెడ్డి గూడెం బైపాస్ వద్ద భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికాయి.అనంతరం ఫ్లైఓవర్ నుండి రాజీవ్ చౌక్ మీదుగా పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ తనకు భారీ మెజార్టీ అందజేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బిఎల్ఆర్ తో కలిసి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 1,64,982 ఓట్లు పోలుకాగా వాటిలో కాంగ్రెస్ కు 99,490, బిజెపికి 36,511, బి ఆర్ ఎస్ కు 28,981ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 62,979 ఓట్ల మెజార్టీ లభించింది. ఇంత భారీ మెజార్టీ రావడం పట్ల ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి,నూకల వేణుగోపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, పొదిలి శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్ల నాగమ్మ, కౌన్సిలర్లు దేశిడిశేఖర్ రెడ్డి,గంధం రామకృష్ణ,పందిరి అనిత, చలపతిరావు, మెరుగు శ్రీనివాస్,నరేందర్ గౌడ్తదితరులు పాల్గొన్నారు.